శిష్యుడి
విజయంలో గల
రహస్యాన్ని
ఆ గురువు
ఎలా తెలుసుకున్నాడు?

శాంతిస్వరూప్
కథ

# తడిలేనివాన

జ్రాక్రీ''

డీజిల్ ఇంజన్ కూతలా ప్రతిధ్వనించిన ఆ పిలుపుకి ఆ రేకులషెడ్డు, డిసెంబర్ నెలలో కాశ్మీర్‌లో, నదిలో చన్నీళ్ళ స్నానం చేస్తున్నట్టు ఒణికింది.

హైదరాబాద్‌లో వున్న వందలాది కారు రిపేరింగ్ షెడ్లలో అదొకటి.

న్యూనల్లకుంట అన్న పేరుతో పాత రామాలయం దగ్గరున్న గుడిసెల మధ్యలో ఉన్న రేకులషెడ్డులో నడిచీ నడవని కార్లు నాలుగున్నాయి.

ఒక హిల్‌మన్, రెండు మోరిస్‌మైనర్లు, ఒకటి ఫియెట్. గవర్నమెంట్ ఆసుపత్రిలో జనరల్‌వార్డులోని పాతరోగుల్లా పడివున్నాయి —

"జై. జానీ గూరూ"

ఫియట్ బాడీ కిందనుంచి కుడిచేత్తో స్పానరూ, ఎడంచేత్తో కటింగ్ ప్లయిర్స్ పట్టుకుని మోచేతుల్తో దేక్కుంటూ బయటికొచ్చి అమాంతం చేతిలో సామాన్లు విసిరేసి జానీ కాళ్ళని చుట్టేసాడు జాకీ!

"జాకీ — ఒకే తండ్రికి పుట్టని నాకొడ్కా — సాధించావు"

"దించుగురూ — ఆశీర్వదించు గురూ"

సాక్షాత్కరించిన భగవంతుని ముందు మోకరిల్లిన పరమభక్తుడిలా సాష్టాంగపడ్డాడు జాకీ!

"వా పరువేంగాను? నువ్విలా ప్రైజులన్నీ లాగేస్తుంటే..."

చేతిలోవున్న మ్యాగజైన్ పెట్టి జాకీవీపు



తట్టి లేపాడు — జానీ —

''ఇది నీ చలవే గురూ'' రెండు చేతులెత్తి దణ్ణం పెట్టాడు అతి వినమ్రంగా.

''చలవ నీరు పోయించుమురా డింభకా''

ఆప్యాయంగా జానీ దగ్గరకు తీసుకున్నాడు. గ్రీజుతో ల్యూబ్రికేటింగ్ ఆయిల్‌తో మురుక్కాలవలోంచి పార్లీ బయటికొచ్చిన పందిపిల్లలా వున్న జాకీని

"ధన్యుడను దేవరా — రమ్ము" — జాకీ తన షెడ్డు మధ్యగా అడ్డుగా వున్న టైర్లు, సామాన్లు దాటుకుంటూ ముందుకు దారితీశాడు — జాకీ చెయ్యి పట్టుకుని 'రమ్ము' అందించడానికి.

ఆ రేకులషెడ్డులో ఒక మూల గాజుపలకలున్న చెక్కతలుపుంది. అదే జాకీ 'ప్రైవేట్‌రూం'—

అందులోకి మరీ ఆత్మీయులకి తప్ప ప్రవేశార్హత లేదు.

"ఛీ దీనబ్బ..."

జాకీ చేతికంటుకున్న గ్రీజుని గోడకిపూసాడు.

ఆ గది తాళం తియ్యడానికి ప్రయత్నిస్తున్నప్పుడు అతని చేతిలోంచి తాళం చెవుల గుత్తి జారిపడింది —ఇరవై తాళం చేతులు.

జాకీ గారేజిలోనే అన్ని తాళాలు లేవు.

కానీ వాడి పాడైపోయిన తాళంచేతులన్నీ దాచిపెట్టాడు జాకీ. తాళాలు కూడా ఆ షెడ్డులో ఒకరేకు బుట్టలో ఉంటాయి.

"నీకే బుద్ధి పోదుకదూ జాకీ" ఆలస్యాన్ని అపశకునంలా ఫీలవుతూ గది తాళం తెరవడానికి అసలు తాళం చెవి దొరక్క తిప్పలు పడుతున్న జాకీని చూసి జానీ అన్నాడు ఆప్యాయంగా.

"పుట్టుకతో వచ్చింది పుడకల్తో పోవాల్సిందే జానీ గురూ" — తాళం తీసి తలుపులోస్తూ అన్నాడు జాకీ.

సన్నగా పీలగా వుండే జాకీ, బొద్దుగా, పొట్టిగా వుండే 'జానీ'ని గురుతుల్యుడిగా భావిస్తాడు. ఇద్దరూ దాదాపు సమవయస్కులే!

"జాస్తి కీర్తి పవన్ — మన్నిలా స్టేట్‌లెవల్లో ఫొటోగ్రఫీ ఫస్టు ప్రైజ్ మూడోసారి కొట్టేయడం నాకు చాలా ఈర్ష్యగా వుందిరా" —

జాకీ పూర్తిపేరుని అతనిమీద అమితమైన ఆప్యాయత కలిగినప్పుడే అలా పిలుస్తాడు 'జానీ' —

"అయిస్ లేదు — నీట్ చెలేగా" జాకీ చిర్నవ్వు పెదాలమీద నాట్యం చేస్తుండే రెండు గ్లాసుల్లోకి XXX రమ్ముపోశాడు

"ఛీర్స్ జాకీ" జానీ గ్లాసులు తగిలించినప్పుడు వచ్చిన చప్పుడులో తన మాటల్లో దూకుతున్న అసహనాన్ని దాచాడు.

"ఛీర్స్ గురూ జానీ" — నాకే ప్రైజొచ్చినా 'తాను' ప్రభావమే అదుండబట్టే నీలా బొమ్మ తియ్యగల్గుతున్నాను"

జాకీ జానీని గౌరవంతో ఆరాధనగా చూస్తూ అన్నాడు.

"జాకీ — నాలా అనకు — నేను ఏ అవార్డు కొట్టలేదు"

జానీ నిరాశతో ఓటమి ఒప్పుకుంటున్న వాడిలా మరో రెండు రమ్ము లాగించి అన్నాడు. తనది నష్ట జాతకమని అతనికి ప్రగాఢ నమ్మకం!

గొంతులో మంట సన్నగా కడుపులోకి జారింది.

మండుతున్న పొయ్యిలో నెయ్యి పోసినట్టు జానీలో ఏదో తెలుస్తున్న తిరుగుబాటు. అలజడి, దెబ్బతిన్న అహం,

మూల్గు తున్న భావం...

"జాకీ... నీకెన్నేళ్ళ మంచి ఫోటోలు తియ్యడం నేర్పుతున్నాను..."

"జానీగురూ — కెమెరా అంటే చూపించిన వాడివి నువ్వే — సుత్తి గ్రీజు పట్టుకునే చేతులకి లెన్స్ తాకించిన బ్రహ్మవి నువ్వేగురూ" గ్లాసెత్తి దణ్ణం పెడ్తూ కళ్ళు మూసుకుని గుటకేశాడు జాకీ! జాకీ మాటల్లో పూర్తి సత్యం, వినయం, ఆత్మసమర్పణ తొణికిసలాడాయి.

జానీకి ఫోటోస్టుడియో వుండేది. మంచి పనిమంతుడిగా పేరుండేది. జానీకి జాతకాల పిచ్చి చాలా వుండేది!

అన్నీ — అవకాశం వచ్చినప్పుడల్లా బీరుసీసాల్లో, ఆ తర్వాత స్థాయికి మించి సినిమా ప్రొడక్షన్‌లో డబ్బులు పెట్టి మొత్తం ఖర్చయిపోయాడు.

మిగిలిందిప్పుడు నలభైవేల అప్పు — పిల్లల్తోపాటుగా వదిలి వెళ్ళిపోయిన పెళ్ళాం — పాతకెమెరా.

జాకీ, జానీ పక్కనున్న వాటాల్లో ఒకే లోగిల్లో వుండేవారు.

జాకీ ఒంటరి! అతనిమీదే ఆధారపడి జానీ మనగల్గుతున్నాడు.

"జాకీ — మరో రౌండుకు సరిపోద్దా — నా మంట తగ్గడంలేదు" జానీ మొదలు పెడితే ఆగదు. అది తెల్సు జాకీకి. పనికుర్రాడిని పిల్చి మరో ఫుల్‌బాటిల్ తెమ్మని డబ్బిచ్చి పంపించి అల్మారాలోంచి రేకుడబ్బా లోంచి మిక్చర్ తీసి రెండు ప్లేట్లలో సర్దాడు.

"జానీగురూ — నువ్వు వూళ్ళో లేనప్పుడు ఈ ప్రైజు కబురొచ్చింది. నీకు కొత్తబట్టలు పెట్టి దణ్ణం పెడ్దామనుకున్నాను గురూ!"

"జాకీ — బట్టలు, బతికున్న వాడికి బతుకే మండిపోతున్న నాకు బట్టలు కాదు దండలు తెప్పించి పటం కట్టించి మరీ వెయ్యి" మరో గుక్కతో గ్లాసు ఖాళీ చేశాడు జానీ.

## టెలిఫోన్ మోసాలు



న్యూయార్క్‌లో నివసించే జాన్ లాండెన్ బర్గర్ అనే వ్యక్తి మొన్నీమధ్య తన టెలిఫోన్ బిల్ చూసి మూర్ఛపోయినంత పని చేశాడు. పదిహేడువేల దూరపు టెలిఫోన్ కాల్స్‌చేసినట్లు తెల్పుతూ 10,950,486 డాలర్ల బిల్లును టెలిఫోన్ శాఖ అతడికి పంపింది. ఆ బిల్లు బరువు తొమ్మిది కిలోలు ఉందట — విపరీతమైన గొడవ, విచారణ తర్వాత ఆ బిల్ 47 డాలర్లు మాత్రమేనని తేలింది. అంటే మనదేశంలోనే కాదు... అమెరికాలో కూడా టెలిఫోన్ బిల్లుల ప్రహసనాలు చాలా జరుగుతున్నాయన్న మాట!

—జూపిటర్

"ఛీ అదేం మాట గురూ — నీ చేతుల్తో నేర్పిన విద్య. ఇంత పేరు తెచ్చింది" — జాకీ అతన్లో నిరాశని తోలెయ్యాలని ప్రయత్నించాడు.

"జాకీ నువ్వెందుకీ పాతసామాన్లు అన్నీ దాస్తావ్ — ఈ గది నాకు గోడౌన్లా వుంటుంది"

జానీ చుట్టూ చూస్తూ అన్నాడు — అసహ్యం, అసహనం మిళితం చేస్తూ.

"జానీ గురూ... నా వీక్‌నెస్ అది. నాకెవరూ లేరని మర్చిపోడానికే అలా నే మొదటిసారి తొక్కిన సొంతసైకిలు, వాడిన పెన్ను, దువ్వెన, గడియారం, అన్నీ దాచాను గురూ" దోషిలా వివరించాడు జాకీ.

"జాకీ నీకు ఫొటోగ్రఫీలో మూడోసారి అవార్డొచ్చింది గదూ" జానీ గొంతు వింతగా ధ్వనించి మరో గుక్క తాగుతున్నప్పుడు లోపలి స్వరూపం ఏదో బయటకు రావాలని తన్నుకుంటుంది? ఆసిడ్ పోస్తే పై పొరలు కరిగిపోయినట్టు.

"అవును గురూ!"

"ఫొటోగ్రఫీ నేర్పిన నాకు తెలీకుండా ఈసారి ప్రైజు కొట్టావ్ కదూ" జానీలో ఏదో కసి రగుల్తోందని జాకీ పసిగట్టాడు.

పాత తాళంచేతుల గుత్తిని మెల్లిగా తీసి టేబిల్ సొరుగులో దాచాడు. జానీ గ్లాసులో మరికాస్త రమ్ము వంపు తూ —

"గురూ నువ్వు వూళ్ళో వుండట్లేదు కదా — సబ్జెక్ట్ నేనే ఎన్నుకున్నాను — అంతే" అతివినమ్రంగా జాకీ సమాధానం చెప్పాడు.

"జాగర్లమూడి నీలిమేఘశ్యాం అనబడే ఈ జానీని మోసం చెయ్యలేవురా జాకీ — నా మత్తు కళ్ళకి తెరలు దింపకు — లైటు వెయ్యి" దాదాపుగా అరిచాడు. అతని కోపం తారస్థాయికి చేరినప్పుడే తనపూర్తి పేరు ఉచ్చరిస్తాడు.

అంత మైకంలోనూ గదిలో చీకటైందని గమనించిన 'జానీ మేధ'ని మెచ్చుకుంటూ జాకీ లైటు వేశాడు.

'సాబ్ — హం జా తే

పనికుర్రాళ్ళు ఇక ఆనాటికి పనికాదని తెల్సి వెళ్ళడానికి సిద్ధపడ్డారు.

"సరే పొండి" పనిపిల్లలు వెళ్ళిపోయిన తర్వాత కారు రిపేర్ గారేజి తలుపు సగం దగ్గరికి లాగి గదిలోకి వచ్చాడు — జాకీ — వెనక్కి తిరిగి గారేజి గడపలో నుంచి గదిని చూశాడు.

నడుస్తున్న నరకం నిద్రపోయినట్టుంది? — గారేజి!

ప్రతిమూల పాత సామాన్లతో నూసేసిన మ్యూజియంలా వుంది గది! గదిలో ఆకలితో గొలుసులు తెంపుకున్న బోనులో పులిలా తిరగుతున్నాడు జానీ—

అడుగులోపలికి వెయ్యబోతూ ఒక్క అక్షర కాలం ఆగాడు జాకీ లోపల నీడలో జానీ ఏదో వెతుకుతున్నాడు...

అది జానీ తత్వానికే విరుద్ధం— ఉప్పు కలిక తియ్యగా వుండదు — జాకీకి తెల్సినంతవరకూ జానీ అవసరం ఆకలితో సరి.

"జానీ గురూ— మందు నీ ముందే టేబిల్ మీద వుంది."

"జాకీ ఇవ్వాళ నాకు గురుదక్షిణ

ఇయ్యావా''

ఖండితంగావున్న అతని గొంతు, కర్కశంగావున్న అతని ముఖం జాకీలో తెలీని వణుకుని శంకని పుట్టించా యి.

ఈత రానివాడు మొదటిసారి నీళ్ళలో దుముక బోయే ముందు పడే ఆత్మ సంశయం అది!

''గురు దక్షిణా?!'' సంశయిస్తూనే అడిగాడు.

''ఏం! ఇయ్యవా'' గద్దించాడు మరో గుటక వేస్తూ జానీ.

''దక్షిణకాదు జానీ గురూ శిక్షణ ఇచ్చిన నీకు అడిగిందేదైనా ఇస్తాను— అర్థరెయ్యి గురూ''—

జాకీ మాటలు పూర్తి కాకముందే జానీ గబుక్కున ఒక వుదుటున దూకి తన దగ్గరికొచ్చాడు. మొహంలోకి మొహం పెట్టి మెల్లిగా అడిగాడు.

''ఫొటో లెలా తీసావ్''

''కెమరాతో''— అర్థంగాక చెప్పాడు జాకీ.

''కాదు నీకు ఇన్‌స్పిరేషన్ ఎక్కడ్నుంచి వస్తుంది''—

జానీ ప్రశ్న జాకీ మనసుమ తేలిక పర్చింది.

''తాపె'' ప్రభావంతో —

జాకీ వుడికించాలని అన్నాడు —

గురువులో తనలో లేనిదేదో జాకీలో వుందని అది చేజిక్కించుకోవాలన్న పిచ్చి తపన, అసూయగా జ్వలిస్తోందన్న 'వూహ' జాకీకి ఆనందం కల్గించింది.

''కేవలం తాపె ప్రభావంతోనే గురూ'' — మళ్ళీ హెచ్చరించాడు.

''జాకీ అది ఎలా పనిచేస్తుందో నాకు చెప్పు'' తప్పదన్నట్టు టేబిల్ చరిచాడు.

''జానీ గురూ దానికో చిన్న చరిత్రుంది'' జాకీ కుర్చీలో సెటిలయ్యాడు.

''చెప్పు!'' — జానీ అసహనాన్ని గ్లాసుని టేబిల్ మీద పెట్టడంలో చూపించాడు.



"చాలారోజుల క్రితం నేనొకసారి మంత్రాలయం వెళ్ళాను గుర్తుందా?"

"వూ!" మరింత రమ్ము జానీ గొంతులోకి జారింది.

"అక్కడొక నాడు యాత్రికుల్ని ఫొటోలు తీస్తుంటే నేను క్లీనర్‌గా వెళ్ళిన టూరిస్ట్‌బస్‌లో ప్రయాణం చేస్తున్న ఒక తురక సాయిబు తనకి నచ్చేటట్టు ఫొటో తీస్తే జీవితాంతం నాకు సంపదనిచ్చే తావీజి స్తానన్నాడు. ఫొటోగ్రఫీ నేర్చుకున్న కొత్తరోజులవి — జానీ గురూ నీ పేరు తల్చుకుని కొండరాయి మీద కూర్చోబెట్టి క్లోజప్ తీశాను. తిరిగొచ్చిం తర్వాత డెవలప్ చేసి ప్రింటు వేసిస్తే సాయిబు అదిరిపోయి 'తాపె' అంటే తావీజుపెట్టె ఇచ్చాడు గురూ — ఆన్నాటినుంచీ చూస్తున్నావుగా తిరుగులేదు..."

జాకీ ఆగాడు. జానీలో మార్పు గమనించడానికి!

ఫుల్ బాటిల్ సగం ఖాళీ అయింది!

"జాకీ నీ 'తాపె' నాకియ్యి!"

కోతి గుండెకాయ తినాలని వుందని మొసలి చెప్పినట్టు అన్నాడు. జానీ మత్తుకళ్ళలో ఆశ కోరిక ప్రస్ఫుటంగా వెలిగాయి. స్విచ్‌ఆఫ్ చేసిన బల్బులా అయ్యాడు జాకీ. జానీ తనకి గురువు, మిత్రుడు, మార్గదర్శి — కానీ... కానీ...

అది... తాపె... తన ఆత్మ తన స్ఫూర్తి తన ప్రాణం ఎలా ఇస్తాడు.

కానీ — ఏదీ అడుగని జానీ గురూని కాదనటం ఎలా?

జాకీలో జరుగుతున్న ఈ అంతర్మథనం — జానీలో అసహనాన్ని మరింత పెంచింది!

"ఏం జాకీ — నీది కెందు కివ్వాలనుకుంటున్నావా? గోడెక్కి నిచ్చెన తన్నేసే రకమా నువ్వు కూడా?

వునాది రాళ్ళెపుడూ గోతుల్లోనే ఉండాలనే పెట్టుబడిదారినా" జానీ ఆపకుండా అక్కసు వెళ్ళగక్కుతున్నాడు.

"జానీ గురూ అదొక్కటి తప్ప ఏదన్నా అడుగు ఇస్తాను. అది నాకు తప్ప మరొకరికి పనిచెయ్యదు గురూ"

"కాదు — నేను కూడా పైకి రావడం నువ్వు అభిలషించలేవు"

"జానీ గురూ — నా ఎవార్డు నువ్వే తీసుకో — నా గారేజీలో ఈనాడున్న డబ్బంతా..."

"జాకీ — నేనడిగిందివ్వనివాడు — నీ దగ్గర్నుంచి నాకేమీ వద్దు — ఈనాటితో సరి"

జాకీ డొక్కలో క్షిపణి దూసుకుపోయినట్టయింది — జానీ గతంలో కూడా తాపె ప్రస్తావన వచ్చినప్పుడు ఆసక్తి చూపించాడు కానీ —

ఇంత మొండిగా స్నేహం తెంచుకునేలా సిద్ధపడతాడను కోలేదు. సర్దిచెప్పే ప్రయత్నం చేశాడు జాకీ —

"జానీ గురూ చిన్న తావీజుపెట్టె కోసం మన ఇన్నేళ్ళ స్నేహం బలిపెట్టకు"

"జాకీ — ఆఖరిగా నాదో చిన్న కోరిక తీరుస్తావా"

"ఆఖరిదని అదరగొట్టకు — ఆజ్ఞాపించు చేస్తాను"

"కెమెరాలో కొత్తరోల్ లోడ్‌చేసి

నాకివ్వు. మరో ఆఫ్‌బాటిల్ తెప్పించు — నీతో ఆఖరిడోసు. నీ బొమ్మ — వేతిపి వెళ్ళిపోతాను''

జాన్ గొంతులో ఖండితమైన ఆజ్ఞ.

జాకీ తటపటాయించాడు.

జానీ అడిగిన రెండూ రెడీగాలేవు — ఎలా?

ఓకె — అతన్ని మరీ గాయపర్చడం తనకి క్షేమం కాదు. తనచేత అక్షరాలు దిద్దించి —

జీవన గమనానికి అర్థం దిద్దినవాడు —

''జానీ గురూ — మందు తేవడానికెవ రూ లేరు. పనిపిల్లలు వెళ్ళిపోయారు — కెమెరాలో కొత్త రోల్ లేదు''

''జాకీ నేనడిగినవన్నీ లేదంటమే నీ లక్ష్య మా?'' విష్ఠూరంగా కర్కశంగా అన్నాడు జానీ. అతనెంత నిస్పృహలో అచేతనావస్థలో వున్నాడో జాకీకి అర్థమైంది.

''కాదు జానీ గురూ — నాకు పది నిమిషాల టైమివ్వు నేనే వెళ్ళి పట్టుకొస్తాను'' చెబుతూనే సమాధానం కోసం ఎదురు చూడకుండా టేబిల్ సొరుగు లాగి వంద రూపాయల కాగితం జేబులో కుక్కుకుని బయటకు వెళ్ళాడు.

''తిరిగిరా జాకీ — ఈ జానీ నీ శత్రువేంకాదు''

నెనకమండి జానీ అరిచాడు. ఆ గదిలోంచే. అప్పటికే జాకీ సైకిల్ మీద అరుపు వినపడనంత దూరం దాటి వెళ్ళిపోయాడు.

''జాకీ ఎందుకు దాస్తున్నావ్ — ఎక్కడ దాస్తున్నావ్'' జానీ తనలో తాను వుడికిపోతున్నాడు!

జ్వాల రగులుతోంది. ఆ అగ్ని అమాయకన్నా తాను ఓడిపోతున్నానన్న నిరీహ నమిలేస్తున్నది?

''జాకీ నువ్వు చెప్పింది అబద్ధం — అది తాళీజు పెట్టె కాదు. ఏదో వుంది. తనకి అందనిదీ అర్థం కానిదీ అదే జాకీ గెలుపు కు కారణం. తన దగ్గర ఫొటో అన్నపదం నేర్చుకున్న కుంక.

''నాకంటే పదిమందిలో ఎదిగిపోయాడు''

'అదే కావాలి'

అంటే నెతకాలి!

కుర్చీలోంచి లేచాడు! కలియచూశాడు. సమాధుల్లేని శ్మశానంలా వుందా గది.



కాఫీ

హోటల్‌కెళ్ళిన హిరణ్యారావుకి కాఫీ తెచ్చి యిచ్చాడు సర్వర్.

''కాఫీ ఇలా వుందేమిటే?'' చిరాగ్గా అడిగాడు హిరణ్యారావు.

''ఇంట్లో పెళ్ళాం ఎలాంటి కాఫీ యిచ్చినా కిక్కురుమనరు. హోటల్‌కి వచ్చి పెత్తనం చెలాయిస్తారేంటి. నోర్మూసుకొని తాగండి'' అనేసి వెళ్ళిపోయాడు సర్వర్.

—ఐ.మోహనశర్మ (నెల్లూరు)

కాళ్ళు తడబడుతున్నాయి. కళ్ళు మూతపడుతున్నాయి.

అడుగడుక్కీ చేతికందిన సామాన్లు చూశాడు.

పాత సైకిల్ చైన్లు, ఆయిల్ డబ్బాలు, టైర్లు, ట్యూబులు, పాత కార్ల ఫొటోలున్న పుస్తకాలు, దూరంగా చెక్క అల్మారాలో నట్లు, బోల్టులు, చిల్లర సామాన్లు, ఓల్ట్ మీటర్లు పనికిరాని సామాన్లు.

"ఛ దీనక్క" వినుగొచ్చింది అలసటతో వెదికిన జానీకి. ఫాను తిరుగుతున్నా నుదుటపట్టిన చెమట తుడుచుకున్నాడు.

"జాకీ వస్తే వెతకనివ్వడు"

తనకున్న వ్యవధి చాలా తక్కువని తెలిసింది. వెనక్కి తిరిగొచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

"నీ నుదిటగీతని విరాశతో రాసాడా దేవుడు" మనసు మూల్గింది.

"జాకీ రాకుండా చేస్తే"

"అసంభవం!"

"వచ్చిన జాకీని లేకుండా చేస్తే —"

అతని కోరిక అతని విచక్షణని మింగేసింది.

ఏం చెయ్యాలన్న ఆలోచన పూర్తిగా రూపుదిద్దు కోకమునుపే తన జేబులోంచి తనకీ మధ్య బాగా అలవాటైన హాషిష్ ముద్ద తీసి జానీ గ్లాసులో రమ్ముతో కలిపాడు.

బాటిల్లో మిగిలిన రమ్ము చెరిసగం వం పుతున్నాడు. జాకీ రొప్పుతూవచ్చి సైకిల్ పక్కన పడేసి వచ్చాడు.

"జానీగురూ — నీవడిగినవి రెండూ దొరికాయి గురూ" చెమట తుడుచుకుని అదించాడు.

"ఫ్లాష్‌తో కెమెరా తియ్యి" అవాసక్తంగా బాటిల్‌ని పక్కనపెట్టేసి—

"ఆర్డర్ జానీ గురూ"

తాళం వేసున్న చెక్క అల్మారాలోంచి కెమెరా, ఫ్లాష్ తీసి ఎలాగూ అవసరమని తెచ్చిన బాటరీసెల్స్ ఫ్లాష్‌కి అమర్చి రోల్ లోడ్‌చేసి జానీ చేతికిచ్చాడు.

"జాస్తి కీర్తిపవన్—గ్రేట్ ఫొటోగ్రాఫర్ నీగ్లాసందుకో నిన్ను 'కాచ్' చేసే అవకాశం నాకివ్వు"—

ఫ్లాష్ అడ్జస్ట్ చేస్తూ చాలా ఫొటోలు తీసాడు జాకీకి, జాని!

"మరో స్నాప్— పూర్తిగా కాళీ చెయ్యి—ఆ— అది" తనూ తూగుతూ అన్నాడు. జాకీచేత గ్లాసు ఖాళీ వేయించి ఫొటోలు తీసాడు.

"థాంక్యు జానీ గురూ"—

ఫొటోలు తియ్యడంలో జానీ పొందుతున్నట్టు కనిపించక జానీ మొఖంలో తృప్తికి జాకీ ఆత్మ తృప్తి పొందాడు?

ఇలాగైనా జానీ మళ్ళీ తన అసలు పంథాలోకి వస్తే చాలని?

"రెడీ" జానీ తర్వాత స్నాప్‌కి పిలుపిచ్చినప్పుడు జాకీ టేబుల్ మీదికి ఒరిగిపోయాడు.

"జాకీ... జాకీ నాకొడకా— నిద్రలే ఇంక" వికృతంగా వున్న మనసుతో జాకీ కెమెరా కిందపడేసి—

గది తలుపు దగ్గరగా వేసి ఆ గదివంతా తిరగజూసాడు. "లేదు ఎక్కడా లేదు."

విసుగ్గా రమ్ము ఆఖరిచుక్క పీల్చి,

దాదాపు మూసుకున్న కళ్ళరెప్పలు బల వంతంగా తెరిచి, చెక్క అల్మారాలో ఫ్లాష్ వుంచిన చోట మళ్ళీ వెతికాడు.

చిన్న చెక్కపెట్టె దొరికింది.

చంద్రుడి మీదికెళ్ళినంత గొప్పగా ఫీలయ్యాడు. శతకోటి ఏనుగులు బలం వచ్చినట్టయింది.

అవధుల్లేని ఆనందంతో ఆశతో తెరిచిన జానీ పక్కలో కోటికోట్ల శతఘ్నులు పేలినట్టు అయ్యాడు. ఆ చెక్కపెట్టెలో—

తుపాకీ ఆకారంలోవున్న పనికిరాని పాత తాళంచెవి జాకీ ముఖంలో నుదుటికి గురిపెట్టినట్టున్న ఫొటో.

తాళం చెవిని విసిరేసి ఆ ఫొటో అటూ ఇటూ తిప్పి చూసాడు. పదేళ్ళ క్రితం జాకీ తీసిన మొదటి ఫొటో వెనకాల ఆ దస్తూరి, తనదేనని తెల్సుకోవటానికి జానీకి రెండు క్షణాల సమయం పట్టింది.

"నీ జీవితంలో పైకి రావాలంటే ఇలాంటి ప్రయోగాలు చెయ్యకింక— జాగర్లమూడి నీలమేఘశ్యాం."

జాకీకి అవార్డొచ్చిన ఫొటోకుడా అదే!—

నవనాడులూ కుంగిపోతుండగా, చివరి స్పృహలో అలవోకగా అటు చూసాడు.

తాను విసిరేసిన ఆ ఫొటో తుపాకీ లాంటి తాళంచెవి.

జాకీ కణతకి తగిలి, రక్తం బొట్లు బొట్లుగా కారుతోంది.

జానీ కృంగి కూలిపోయాడు!!

